RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 | సంచిక : 55 | ఆదివారం 7. 6. 2026 | ఎడిటర్ : జెరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292



## రాహుల్ గాంధీతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భేటీ..

- మంత్రి పదవి కోసమేనా?
- రాహుల్ గాంధీతో దిగిన ఫోటోను షేర్ చేసిన రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డికి కేబినెట్ బెర్త్ ఖాయం అని ఆయన అభిమానులు



## కారు షెడ్డుకే.. మర్యాద తప్పితే పొలిమేర దాటనివ్వం

- కోహెడ పండ్లమార్కెట్ తెలంగాణకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు
- రంగారెడ్డి జిల్లా ఓఆర్ఆర్ కు ఆనుకుని ఉన్న 239 విశాలమైన ఎకరాల్లో కోహెడ అంతర్జాతీయ పండ్లమార్కెట్
- నేడు కూలేశ్వరం అయినా దేశంలోనే అత్యధికంగా వరిని ఉత్పత్తి చేస్తున్నాం

## రేవంత్.. పోటీకొస్తవా..
### నువ్వో నేనో తేల్చుకుందాం

- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు
- మేము కూడా జై తెలంగాణ అని అన్నవాళ్లమే
- 2014-15 లో వడ్లకు రూ.1300 ఉన్న ఎంఎస్పీ ఇప్పుడు రూ.2300 అయిందని తాము రైతుల కోసం పని చేస్తున్నాం



# హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోంది

## కోహెడ అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌కు సీఎం రేవంత్ శంకుస్థాపన

- 'ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు.
- తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు.
- సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం

హైదరాబాద్: జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు."ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోంది. ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

## ప్రజా దర్బార్‌కు మంచి స్పందన వస్తోంది

- మహబూబాబాద్ జిల్లా మర్రిగూడెంలో మంత్రి సీతక్క పర్యటన
- ఇప్పపువ్వు లడ్డులు తినడం వల్ల ఆడవాళ్లకు రక్త హీనత సమస్య తగ్గుతుంది



## ఉమెన్ సేఫ్టీ వింగ్ స్పెషల్ ప్రాజెక్ట్..

- స్త్రీ రైడ్ ను ప్రారంభించిన డీజీపీ సి.వి. ఆనంద్
- తొలివిడతలో 55 మంది మహిళలకు స్త్రీ రైడర్లుగా ఛాన్స్
- మహిళలకు స్వయంగా ఉపాధిని అందించడమే ఈ కార్యక్రమం



## రేవంత్ సర్కార్.. ప్రభుత్వ భూమిని పెద్దలకు అప్పగిస్తోంది

- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందా
- ప్రభుత్వ భూములను కాపాడేందుకు అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతాం





## జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు

- నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఓఎస్ఎం వ్యవస్థలో అవకతవకలపై ఆందోళన
- 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నినాదం
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ భద్రత



# ఆర్థికవృద్ధిపై
## ప్రధాని మోదీ కీలక సమీక్ష

- పీఎం-ఎకనామిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులతో కీలక సమావేశం
- దేశ ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసేందుకు చేపట్టాల్సిన వివిధ వ్యూహాలు, చర్యలపై సుదీర్ఘంగా చర్చ
- వ్యాపారాల నిర్వహణను మరింత సులభతరం చేయడం
- పాల్గొన్న కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు

## ఈనెల 8న హైదరాబాద్‌లో 'చేప ప్రసాదం' పంపిణీ

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కార్యక్రమానికి ఏర్పాట్లను పూర్తి



## హైదరాబాద్‌లో వర్షం..

హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా మారింది.



## రేవంత్, ఉత్తమ్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: హరీశ్ రావు

- అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లుగా పాలమూరుకు ఏమీ లేదు
- బీఆర్ఎస్ పాదయాత్ర భయంతో రేవంత్ నిద్రలేచారు
- సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు సీఎంకు లేదు



# భైంసా అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

**ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, జూన్:06(తెలంగాణ వాణి ప్రతినిధి)**
భైంసా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం భైంసా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపాలిటీ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి



పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణ చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, మొక్కల నాటకం, ఎస్ఐఆర్ ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించేందుకు త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

**అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలి: ఎమ్మెల్యే**
మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కౌన్సిలర్లు చొరవ చూపాలని కోరారు. సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించాలని పేర్కొన్నారు.

**సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు: ఎస్పీ**
ప్రజలంతా సామరస్య వాతావరణంలో కలిసి మెలిసి జీవించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా కల్లోలాలు సృష్టించే విధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**పచ్చదనం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్/కొత్తపల్లి జూన్ 06 (తెలంగాణ వాణి)**
పచ్చదనం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతు లను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకు చెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్,బడి బాట గురించి వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇన్చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా,మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు**

**నిర్మల్, జూన్:06(తెలంగాణ వాణి ప్రతినిధి)**



మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ, ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్ ప్రారంభం

**ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ పంపిణీ చేసిన సీపీ గౌస్ ఆలం**



**కరీంనగర్:జూన్ 06 (తెలంగాణ వాణి)**



నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,ప్రయా ణికుల రక్షణే ధ్యేయంగా కరీంనగర్ బస్టాండ్ ఇన్ గేట్ వద్ద శనివారం నాడు నూతన ట్రాఫిక్ ఔట్ పోస్ట్ బూత్‌ను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అత్యంత రద్దీగా ఉండే బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య లను అదుపు చేయడానికి, నిరంతరం పర్యవేక్షించడానికి ఈ నూతన ఔట్ పోస్ట్ బూత్ ఎంతగానో దోహదపడు తుందని పేర్కొన్నారు. ప్రయాణికులకు,వాహనదారు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండా లని సూచించారు.

**సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ.... కూలింగ్ గ్లాసెస్ పంపిణీ**
కార్యక్రమంలో భాగంగా, భానుడి భగభగలకు సైతం వెరవకుండా రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక కూలింగ్ గ్లాసెస్ (కళ్ళద్దా లను) సీపీ అందజేశారు. తీవ్రమైన ఎండల నుండి సిబ్బంది తమ కంటి ఆరో గ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. విధి నిర్వహణతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామితో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సంజీవ్,అంజయ్య,సబ్- ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలబాలికల సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మహిళల,బాలిక భద్రతే మా బాధ్యత: సీపీ గౌస్ ఆలం**

**మానకొండూర్:జూన్ 06 (తెలంగాణ వాణి)**




బాలబాలి క లబ సంరక్షణ మనందరి సమిష్టి బాధ్యత కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ పిలుపునిచ్చారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్ కన్వెన్షన్ లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బాల పంచాయతీపై నిర్వహిం చిన అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా డాక్టర్ కవ్వంపల్లి మాట్లా డుతూ బాలల హక్కుల పరిరక్షణ,వారి భద్రత,సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహ రించాలన్నారు. పిల్లలపై జరుగుతున్న వివిధ రకాల దౌర్జన్యాలు,బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం,పోలీసు శాఖ, విద్యాసంస్థలు,తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల హక్కులపై అవగాహన పెంపొందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత సుర క్షితంగా తీర్చిదిద్దవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో,ప్రతి పాఠశాలలో బాలల సమస్యలను గుర్తించి, వెంటనే పరిష్కరించే వ్యవస్థ ను బలోపేతం చేయాలని సూచించారు. బాలల అభిప్రా యాలకు విలువనిస్తూ,వారి ఆలోచనలకు వేదిక కల్పించేం దుకు బాల పంచాయతీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు,వారిలో నాయక త్వ వికాసానికి 'ఇదొక అద్భుతమైన వేదిక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు తమ గ్రామం,పాఠశాల, కుటుంబం,సమాజ పరమైన సమస్యలను స్వయంగా గుర్తించడమే కాకుండా ఆయా సమస్యలపై చర్చించి పరిష్కా రాలను వెతకడం అద్భుత మని ఆయన పేర్కొన్నారు. ఆలోచనా శక్తిని,దృక్పథాన్ని విస్తృతపర్చుకోవడం వారిలో ఆత్మవిశ్వాసం మెండుగా పెరుగుతుందన్నారు. ఆరోగ్యం,విద్య,బాలల రక్షణ వంటి కీలక అంశాలపై పిల్లలు తమ అభిప్రాయాలను ధైర్యం గా వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధి లో చురుకుగా భాగస్వాము లు కావాలని ఎమ్మెల్యే కవ్వం పల్లి కోరారు. విద్యతో పాటు నైతిక విలువలు,సామాజిక బాధ్యతలపై కూడా పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడుపు తూ వారి సమస్యలను తెలుసుకోవాలని,సాంకేతికత వినియోగంలో జాగ్రత్తలు పాటించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషన రేట్ ఆధ్వర్యంలో బాలల హక్కులు,రక్షణ అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయ మని ఎమ్మెల్యే కొనియాడారు.



**మహిళల,బాలిక భద్రతే మా బాధ్యత:సీపీ గౌస్ ఆలం**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ మహిళలు,బాలల భద్రత కల్పించడమే తమ బాధ్యత అని,అందుకే జిల్లా పోలీసు శాఖ మహిళలు,బాలికల రక్షణ,భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లాలో బాలికలను రక్షించేం దుకు వినూత్న కార్యక్రమాలు ఇప్పటికే చపట్టామని, అందులో భాగంగానే 'స్నేహిత'అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లాలోని పాఠశా లలు,కళాశాలల్లో ప్రత్యేకంగా 'సీక్రెట్ బాక్స్'లను ఏర్పాటు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదేశిం చామని సీపీ తెలిపారు.
విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా,వేధింపుల నైనా ఈ సీక్రెట్ బాక్సుల ద్వారా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని,ఈ బాక్సులకు తాళాలు వేసి ఉంచుతామని,వాటి తాళం చెవులు మహిళా కానిస్టేబుళ్ల ఆధీనంలోనే ఉంటాయని,ఈ విషయంలో ఎవరూ ఆందోళ న చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మహిళలు,విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదురై నా అధైర్యపడకుండా తక్షణ మే షీ టీమ్స్ సేవలను విని యోగించుకోవాలని సీపీ సూచించారు. బాధితులు నేరుగా కాకుండా మొబైల్ నంబర్ 8712670759 ద్వారా వాట్సాప్ లేదా కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదు చేసిన వారి వివరా లను గోప్యంగా ఉంచుతా మని,అందువల్ల నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని సీపీ పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి,చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీ విజయ కుమార్, ఇన్స్పెక్టర్లు శ్రీలత,పుల్లయ్య,రమేష్‌లతో పాటు షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగానికి చెందిన సభ్యులు, మహిళలు, బాలలు తదితరు లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్పేట గ్రామంలో శనివారం రోజున గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు . మండల అధికారులు ,గ్రామ పెద్దలు పాల్గొని గ్రామ అభివృద్ధి , నిధులు గురించి చర్చించుకున్నారు . గ్రామ అభివృద్ధికి అధికారులు గ్రామ ప్రజలు సహకరించాలని గోపాలపేట గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ , ఉప సర్పంచ్ గులాం హుస్సేన్ , పాలకవర్గం కోరారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## ప్రత్యేక గ్రామసభను నిర్వహించిన మాసాన్పల్లి సర్పంచ్



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 6:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని మాసాన్పల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామ సభకు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామ సభలో భాగంగా ఎంపీడీవో, సర్పంచ్ గ్రామ పెద్దలతో ప్రజలతో నిధులపై ,అభివృద్ధి కార్యక్రమాలపై, ఇతర అంశాలపై చర్చించారు . అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## మీ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించండి

**ఇంటింటా సర్కార్ సార్ల ప్రచారం**



**జగిత్యాల/ బుగ్గారం: 6 జూన్ (తెలంగాణ విలేకరి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహన్ రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ టీచర్లు జనమంచి శ్రీనివాస్, గందె మనోహర్, రికార్డ్ అసిస్టెంట్ చీటి నాగరాజు తదితరులు బుగ్గారం గ్రామంలో పిల్లలను సర్కార్ బడిలో చేర్పించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా కూడలి ప్రదేశాల్లో ప్రముఖులకు, గ్రామ పెద్దలకు వారు కర పత్రాలు పంపిణీ చేశారు. ఇక్కడ ఉన్నది మీ బడి, ఆది మీ పిల్లల కోసమే.... దాని అభివృద్ధి, పిల్లలను చేర్చడం మీ బాధ్యత. వారిని చక్కదిద్ది మంచి విద్యా బోధన చేయడం - వారిని సన్మార్గంలో నడిచేందుకు తగు ప్రత్యేక శిక్షణ అందించడం మా కర్తవ్యం అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రచారం చేశారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ కై ఎలాంటి ఫీజులు, ఎలాంటి ఖర్చులు లేని సర్కార్ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు.
ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రం ఇంటింటా పంపిణీ చేస్తూ గత పరీక్షల ఫలితాలలో పదవతరగతి పిల్లలు సాధించిన ఉత్తమ ఫలితాలను వారు నిదర్శనంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ పాఠశాలలలో చదివే విద్యార్థినీ - విద్యార్థులకు ప్రతి రోజూ శుచి - రుచి కరమైన వంటకాలతో ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉన్నత విద్యార్హతలు, శిక్షణ కలిగిన ఉపాధ్యాయుల చే విద్యా బోధన, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, డిజిటల్ సాధనాల ద్వారా విద్యా బోధన, క్రీడలు, సాంస్కృతిక, కళా రంగాలలో, కరాటే లో ఉచిత శిక్షణ,ఇస్తున్నారు.

# అవినీతి రావు ఖబర్దార్

**పూటకో పార్టీ మార్చే ఊసరవెల్లి రావు**

**సునీల్ రావు పై మండిపడ్డ చల్ల హరిశంకర్**

**కరీంనగర్ టౌన్ జూన్ 06 (తెలంగాణ వాణి)**
రాజకీయ స్వార్థం కోసం ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడం అలవాటుగా మార్చుకున్న నీచమైన వ్యక్తి మాజీ మేయర్ సునీల్ రావు అని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. శనివారం కరీంనగర్ నగరంలోని 47వ డివిజన్‌లో గల మీకోసం కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ మాజీ మేయర్ ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ పైన తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కృషి ఫలితమేనని, గతంలో ఇదే విషయాన్ని పలుమార్లు చెప్పి ఇప్పుడు భిన్నంగా మాట్లాడుతున్న సునీల్ రావు ది నోరా మోరినా అని ఘాటుగా విమర్శించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే తమ వైఖరిని ఎప్పటికప్పుడు మార్చుకుంటున్న ఊసరవెల్లి నాయకుడు అని అన్నారు. కేంద్ర మంత్రి సమక్షంలో కూడా స్మార్ట్ సిటీ విషయంలో వినోద్ కుమార్ పాత్రను ప్రస్తావించిన వీడియోలు ఉన్నాయని. అవి ప్రజలందరికీ తెలుసన్నారు.
వ్యక్తిగత రాజకీయ లబ్ధి కోసం తన వైఖరిని మార్చుకుని ఇప్పుడు కేంద్రమంత్రికి దగ్గర అవడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట్‌లో కరీంనగర్ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చామని చెబుతున్న నాయకులు ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దేవాలయాలకు ప్రత్యేక నిధులు, నవోదయ విద్యాలయం, జాతీయ రహదారి పనులు, డంప్ యార్డ్ అభివృద్ధి వంటి అంశాలపై చేసిన హామీల అమలు గురించి ప్రశ్నించారు. కరీంనగర్‌కే కాకుండా ఇతర నగరాలకు కూడా కేంద్ర పథకాల ద్వారా నిధులు వచ్చాయని, వాటిని వ్యక్తిగత ఘనతగా చెప్పుకోవడం సరికాదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడం, గ్రామాల్లో తాగు నీటి సమస్యలు కొనసాగుతున్నాయన్నారు కరీంనగర్ అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. తమ పార్టీపై ఆరోపణలు చేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు గట్టిగా ప్రతిస్పందిస్తారని హెచ్చరించారు. గతంలో బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు మరిచిపోయి భిన్నంగా వ్యవహరిస్తున్న నాయకుడు ఎవరైనా ఉంటే అతనే, అవినీతి అనకొండ లఫంగి సునీల్ రావు అని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

### పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్




**కుత్బుల్లాపూర్, జూన్ 06 (తెలంగాణ వాణి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం బాలాజీ లేఅవుట్ లో శ్రీ భీమేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ,ముఖ్య అతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమేశ్వర స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు ,చల్లని దీవెనలు ఆయురారోగ్యాలతో కూడిన జీవితాన్ని ప్రజలందరికీ ప్రసాదించాలని కోరారు, అదేవిధంగా భీమేశ్వర స్వామి వార్షికోత్సవాలు ఇంత ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అంజన్న, శ్రీనివాస్, వెంకట్ కుమార్, వేణు, బాలాజీ, రామక్రిష్ణ, చైతన్య , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ పనులను, నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో రవీంద్రనాథ్




**టేకులపల్లి, జూన్ 06 (తెలంగాణ వాణి)**

భద్రాద్రి జిల్లా టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం'99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక' గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రవీంద్రనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కూలీలందరికీ రోజుకు రూ.307/-ల పూర్తి దినసరి వేతనం వచ్చేలా నాణ్యమైన పనులు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా గ్రామంలోని నర్సరీని కూడా సందర్శించి, మొక్కల పెంపకంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ప్రగతి నివేదిక గ్రామసభలో ఉపాధి హామీ పథకం ఏపీఓ కాలంగి శ్రీనివాస్,ఈసీ తిరుపతయ్య, గ్రామ ఉపసర్పంచ్ కంగల సరోజ, గ్రామ కార్యదర్శి సునీత, ఏఈఓ రెహనా బేగం, వైద్య శాఖ సిబ్బంది మానస, జీపీఓ కన్నయ్య, విద్యాశాఖ ప్రతినిధి కుంజా రవి, విద్యుత్ శాఖ సిబ్బంది లచ్చు, టీఏ భీముడు, ఎఫ్ఏ సత్యనారాయణ, వీఓ సభ్యులు, గ్రామ ప్రజలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలు



**చర్ల, జూన్ 6, (తెలంగాణ వాణి)**

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలను చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీ పోరిక బలరాం నాయక్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండవ రాయుడు, ఇర్రసవడ్ల రాము, రంగు నరసింహమూర్తి, గూడపాటి సుదర్శన్, సత్తిబాబు, కల్లూరి నాగేశ్వరరావు, వీరభద్రం, ఖజం విజయభాస్కర్, సర్లం బిక్షపతి, సున్నం గంగరాజు, మడకం రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డు సభలలో కనిపించని మహిళా ప్రజాప్రతినిధులు



**సంగారెడ్డి :నారాయణఖేడ్, జూన్ 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

నారాయణఖేడ్ మున్సిపాలిటీ తో సహా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో మహిళా ప్రజాప్రతినిధులు కనిపించడం లేదు, మహిళ సాధికారతకు మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగింది, ఎన్నికల అప్పుడు మాత్రమే ప్రచారంలో కనిపించిన మహిళలు ,గెలుపు తర్వాత వారి భర్త ,అన్న ,తమ్ముడు, మరుదులు ,మామ, మాత్రమే కనిపిస్తున్నారు ప్రభుత్వం అధికారికంగా ఏ కార్యక్రమం నిర్వహించిన 90 శాతం మంది మహిళ ప్రజాప్రతినిధులు కాకుండా వారి కుటుంబ సభ్యులు మాత్రమే ఉంటున్నారు, అధికారులు కూడా మహిళా స్థానంలో కూర్చున్న వారి కుటుంబ సభ్యులకు సన్మానం చేయడం విడ్డూరం.

# కాంగ్రెస్‌లో ఏ ముఖ్యమంత్రి ఎన్ని రోజులు తెలియదు

- అపాయింట్మెంట్ పొందలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్ నాయకత్వం లేకుంటే తెలంగాణ రాష్ట్రం లేదు
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల: జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీలో ఏ ముఖ్యమంత్రి ఎన్ని రోజులు ఉంటాడో ఎవరికి తెలియదని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టని అన్నారు. కుంగిపోయిన పిల్లర్స్ మరమ్మత్తులు చేపట్టలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం జీవన్ రెడ్డి మండిపడ్డారు.మహారాష్ట్ర సీఎంతో మాట్లాడడానికి అపాయింట్ మెంట్ పొందలేని అసమర్థ సీఎం తెలంగాణ సీఎం అని ఆయన అన్నారు. సీఎం మాట్లాడడానికి అపాయింట్ మెంట్ కొరకు మధ్యవర్తిత్వం కోరిన అసమర్థ ముఖ్యమంత్రి తెలంగాణ ముఖ్యమంత్రి అని అన్నారు. ఎంతవరకు కేసీఆర్ పైన ఆరోపణలు చేయడం తప్ప ఏ విధంగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆలోచన లేదని జీవన్ దుయ్యబట్టారు. రేవంత్ నిర్వాకం చూస్తుంటే తెలంగాణను ఎండవెట్టి పోలవరం ప్రాజెక్టు, చంద్రబాబుకు వంత పడుతున్నట్టు ఉన్నదని జీవన్ రెడ్డి విమర్శించారు.తాగునీటి అవసరాలను గుర్తించి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన వ్యక్తి కేసీఆర్ ప్రాణహిత ప్రాజెక్టు ఎప్పుడైతే పూర్తి చేయలేదో అప్పటి వరకు ఓట్లు అడిగే హక్కు రేవంత్ రెడ్డికి లేదని జీవన్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పేర్కొన్న విధంగా మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అసలు రాష్ట్రంలో ఎం జరుగుతుంది, ఎం జరగబోతోంది అని ఎవరికి అర్థం కావడం లేదని జీవన్ రెడ్డి అయోమయం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి తో మోసపోని వర్గం లేదంటే ఆశ్చర్య పోనవసరం లేదని జీవన్ రెడ్డి అన్నారు. ప్రాణహిత నది వద్ద తుమ్మడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి నది జలాలను వినియోగం తేలేవో అప్పటి వరకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కి ఆయన ఫ్యూచరే తప్పితే తెలంగాణ ఫ్యూచర్ పై ఆలోచనే లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు ఏర్పడితే ప్రకృతి ప్రసాదించిన దానికి కంటే రేవంత్ రెడ్డి వైఫల్యం సృష్టించిన కరువుగానే పరిగణింపబడుతుందని హెచ్చరించారు.పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రి అపాయింట్మెంట్ ఇవ్వనప్పుడు నువ్వు ముఖ్యమంత్రిగా ఎందుకు అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు అనేది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ తో ముడిపడి ఉన్నదని, ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఆవశ్యకత గుర్తిస్తున్నారని జీవన్ రెడ్డి వెల్లడించారు. సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన బాడ్మింటన్ వేసవి శిక్షణా శిబిరం



**హుస్నాబాద్ జూన్ 6 (తెలంగాణ వాణి ఆర్ సి)**

సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలో గల హుస్నాబాద్ ఇండోర్ స్టేడియంలో గత నెల రోజులుగా జరుగుతున్న బాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్ జంగపల్లి వెంకటనర్సయ్య మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ధృఢత్వానికి ఉపయోగ పడతాయని, వేసవి శిక్షణ శిబిరాల నుండే ఎంతో మంది జాతీయ క్రీడాకారులు తయారు అయ్యారని, క్రీడాకారులు అందరూ బాడ్మింటన్ ను ఇలాగే కొనసాగించి హుస్నాబాద్ ప్రాంతానికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని కోరారు, అలాగే శిక్షణ శిబిరం ముగింపు టోర్నమెంట్ కి బహుమతులు స్పాన్సర్ చేసిన సీనియర్ క్రీడాకారుడు అఖిల్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కార్యక్రమంలో శిక్షణ శిబిరం ముగింపు టోర్నమెంట్ గెలుపొందిన క్రీడాకారులు బాలికల సింగిల్ విభాగం లో మొదటి స్థానం నిలిచిన స్ఫూర్తి, రెండవ స్థానం భవిగ్న, బాలుర సింగిల్ విభాగంలో మొదటి స్థానం నితీష్, రెండవ స్థానం అభిరామ్, బాలుర డబుల్ విభాగం లో మొదటి స్థానం లో నిలిచిన జంట నితీష్,అభిరామ్ రెండవ స్థానంలో నిలిచిన సాయి ప్రణీత్,రుషికేశ్ లకు బహుమతులు ప్రధానము చేశారు. కార్యక్రమం లో కోచ్ దిలీప్ సింగ్, బాడ్మింటన్ సీనియర్ క్రీడాకారుడు గంగిశెట్టి అఖిల్ పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రధానోపాధ్యాయుని సేవలను ప్రశంసించిన పాఠశాల విద్యాశాఖ

**ధర్మారం: జూన్ 06 (తెలంగాణ వాణి)**

గత విద్యా సంవత్సరంలో 90శాతం కంటే ఎక్కువ హాజరుతో అత్యుత్తమ క్రమశిక్షణను ప్రదర్శించినం దుకు, విధి నిర్వహణలో ఉన్నత స్థాయి నిబద్ధతను కనబరిచినందుకు గాను రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు, రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష తెలంగాణ డా"ఈ నవీన్ నికోలస్ ఐ.ఏ.ఎస్, పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న కు, ఇదే పాఠశాలలో క్రమశిక్షణతో క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైన మూడవ తరగతి విద్యార్థిని చెక్కపల్లి హాసినికి ప్రశాంసా పత్రాలను విద్యాశాఖ అధికారుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసాధారణ క్రమశిక్షణ పట్టుదలతో ప్రతి పని దినం హాజరై విద్యార్థులకు తోటి ఉపాధ్యాయులకు ప్రశంసనీయమైన ఆదర్శంగా నిలిచారనీ, నిబద్ధతతో పాఠశాల సమాజంలో క్రమశిక్షణ, నిరంతరాయత నైపుణ్య సంస్కృతిని పెంపొందించడానికి గణనీయంగా దోహదపడుతున్నందుకు గాను ఈ ప్రశంసా పత్రాన్ని అందిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్తిపాక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ ఈ గుర్తింపు మాలో మరింత ఉత్సాహన్ని బాధ్యతను పెంపొందిస్తుందని రాబోవు కాలంలో మరింత నిబద్ధతతో పనిచేస్తూ విద్యాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. తమను గుర్తించిన మండల విద్యాధికారి ప్రభాకర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం.షేక్, జిల్లా విద్యాశాఖ ఆధికారిణి శారద , పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డా.నవీన్ నికోలస్ లకుప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబూరావు హెచ్చరిక



**టేకులపల్లి, జూన్ 6 (తెలంగాణ వాణి**

) మండల కేంద్రమైన టేకులపల్లిలో శనివారం వ్యవసాయ శాఖ అధికారులు విత్తన దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో, నకిలీ విత్తనాల విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా వ్యవసాయ అధికారి వి.బాబూరావు,మండల వ్యవసాయ అధికారి (ఏవో) అన్నపూర్ణతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లోని విత్తన ప్యాకెట్లను అధికారులు స్వయంగా క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేశారు. అవి ప్రభుత్వం ధృవీకరించిన కంపెనీలవేనా? నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్నాయా? లేదా అని సాంకేతిక పద్ధతుల్లో వెరిఫై చేశారు. డీలర్ల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైతును ముంచే ఏ ఒక్క విక్రయదారుడిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. విత్తన డీలర్లు ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలి. గుర్తింపు పొందిన కంపెనీల నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందుబాటులో ఉంచాలి. స్టాక్ బోర్డులను ప్రదర్శించి, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ రైతులకు పలు సూచనలు చేశారు. "రైతులు తక్కువ ధరకే వస్తున్నాయని ఆశపడి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే నకిలీ, లూజ్ విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దు.కేవలం మన ప్రాంతంలో ప్రభుత్వ లైసెన్స్ కలిగిన అధికారిక డీలర్ల వద్దనే విత్తనాలు కొనాలి. కొనుగోలు చేసిన ప్రతిసారీ రసీదును (క్యాష్ బిల్) అడిగి తీసుకోవాలని ఆమె కోరారు. ఈ ఆకస్మిక తనిఖీలతో మండలంలోని విత్తన వ్యాపారుల్లో ఒక్కసారిగా కలకలం రేగగా, నకిలీ విత్తనాల అడ్డుకట్టకు వ్యవసాయ శాఖ తీసుకుంటున్న ఈ చర్యల పట్ల స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక డీలర్లు పాల్గొన్నారు.

# నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తి బైండోవర్



**రాయికల్: జూన్ 06 (తెలంగాణ వాణి):**

రాజ్ నగర్ తండా కి చెందిన బాణావత్ సరిత శనివారం రోజున మధ్యాహ్నం ద్విచక్ర వాహనం పై నాటుసారాయి ని రాజ్ నగర్ తండా నుండి రాయికల్ కు సరఫరా చేస్తుండగా జగిత్యాల ఎక్సైజ్ అధికారులు రాయికల్ వద్ద పట్టుకున్నారు.బాణావత్ సరిత వద్ద నుండి 6 లీటర్ల నాటు సారాయిని మరియు రవాణాకు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసినారు.తదుపరి రాయికల్ తాసిల్దార్ ముందు లక్ష రూపాయలకు బైండ్ ఓవర్ చేసినారు.జగిత్యాల ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ మాట్లాడుతూ రాయికల్ మండలంలో ఎవరైనా గుడుంబాను అమ్మిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు బెల్లం మరియు పట్టిక విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.ఇట్టి దాడుల్లో ఎస్సై స్వప్న మరియు సిబ్బంది మంజుల మహేందర్,వెంకటేష్ బాబు,సాయిలు పాల్గొన్నారు.



# అమ్మ పేరుతో ఒక మొక్క

### పర్యావరణ పరిరక్షణకు బీజేపీ పిలుపు

**తెల్లాపూర్ జూన్ 6 (తెలంగాణ వాణి)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా తెల్లాపూర్ డివిజన్‌లోని ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు.తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శంషాబాద్ రాజు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, బీజేపీ సీని యర్ నాయకులు ప్రవీణ్, రాజు నర్సింహా రెడ్డి తదితర నాయ కులు, కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరి రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# ఏబీవీపీ నగర నూతన కార్యదర్శిగా బత్తుల రాజు ఎన్నిక



**హుస్నాబాద్ జూన్ 06(తెలంగాణ వాణి ఆర్ సి)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన నగర కమిటీని ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఉమ్మడి మెదక్ జిల్లా విభాగ్ కన్వీనర్ సావుల ఆదిత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 77 సంవత్సరాలుగా ఏబీవీపీ జాతీయ పునర్నిర్మాణ లక్ష్యంతో విద్యార్థి, సమాజ సేవలో ముందంజలో నిలుస్తోందని పేర్కొన్నారు. జాతీయ భావాలతో దేశసేవ చేయడంతో పాటు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు.అనంతరం హుస్నాబాద్ నూతన నగర కమిటీని ప్రకటించారు. నగర కార్యదర్శిగా బత్తుల రాజును నియమించగా, నగర ఉపాధ్యక్షులుగా బత్తుల సంతోష్, అంజి, సంయుక్త కార్యదర్శులుగా అరుణ్, రంజిత్ ఎన్నికయ్యారు. మహిళా కన్వీనర్‌గా శిరీష, మహిళా కో-కన్వీనర్‌గా హాసిని, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా శశికుమార్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా సందీప్, ఖేల్ కన్వీనర్‌గా పూర్ణచందర్, మిషన్ సాహసి కన్వీనర్‌గా అశ్విని, మిషన్ సాహసికో-కన్వీనర్‌గా ప్రసన్న, సోషల్ మీడియా కన్వీనర్‌గా చరణ్‌ను నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, చరణ్‌తో పాటు పలువురు విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన మల్లికార్జున్ ఖర్గే, మీనాక్షి నటరాజన్

### శుభాకాంక్షలు తెలిపిన చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి

**తెల్లాపూర్, జూన్ 6 (తెలంగాణ వాణి)**

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు జీహెచ్ఎంసీ 263 తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ దేశ, రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మల్లికార్జున్ ఖర్గే, మీనాక్షి నటరాజన్‌లకు రాజ్యసభ సభ్యత్వం లభించడం పార్టీ కార్యకర్తలకు ఆనందదాయకమని పేర్కొన్నారు. వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమై ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### ఆర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర, కిషన్ నాయక్



డా,, కొర్ర. కిషన్ నాయక్

**దేవరకొండ జూన్ 6( తెలంగాణ వాణి ప్రతినిధి )**
రాష్ట్రలో అని జిల్లాలలో ఆర్‌టిఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 బలోపేతం కొరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో (గ్రామపంచాయతీ స్థాయి రాష్ట్ర స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 26 అనేది చాలా కీలకమైనది.ఇది ప్రజలకు సమాచార హక్కుపై అవగాహన కల్పించడానికి మరియు ఈ చట్టాన్ని సమర్థవంతగా అమలు చేయడానికి ప్రభుత్వాలు చేపట్టావాల్సిన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నం. 33086ను సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు. దరఖాస్తుదారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, వారికి చట్టప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్‌టిఐ కార్యక్రమాల్లో సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో నిరంతరం ఆర్‌టిఐ చట్టం అమలుకు కృషి చేస్తుందని తెలిపారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై, భారత రాజ్యాంగ పీఠిక, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ, రోడ్ సేఫ్టీ, ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలు , చేపడుతున్నట్లుగా సంక్షిప్తంగా చెప్పాలంటే సెక్షన్ 26 అనేది (ఆర్టీఐ), చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి ప్రభుత్వానికి అప్పగించిన ఒక్క బాధ్యత అని కిషన్ నాయక్ చేపిన్నారు.

## కొత్తగూడెంలో 8న 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్' ప్రారంభోత్సవం

### బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, జూన్ 6 (తెలంగాణ వాణి)**
నిరుద్యోగ యువతకు నాణ్యమైన, ఉచిత పోటీ పరీక్షల శిక్షణ అందించాలనే లక్ష్యంతో రూపొందించిన "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు పిలుపునిచ్చారు. కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో, చక్రవర్తి ఈ-క్లాస్‌రూమ్ భాగస్వామ్యంతో ఈ యాప్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.శనివారం చర్లలో నిర్వహించిన సమావేశంలో తాతారావు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన కోర్సులు, స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వం పూర్తిగా ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ నెల 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్‌లోని రైటర్ బస్తీలో నిర్వహించనున్న "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ లాంచ్ అండ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్"కు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ సాధన దిశగా ముందుకు సాగాలనుకునే ప్రతి యువకుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, యాప్ ద్వారా అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయి, కారం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ ప్రైమరీ పి ఎం సి స్కూలు రద్దు చేయాలి



**రాజపేట జూన్: 06(తెలంగాణ వాణి విలేఖరి)**
రాజాపేట మండల కేంద్రంలో ప్రీ ప్రైమరీ పిఎంసి శ్రీ స్కూల్లు రద్దు చేయాలని లేదా అందులో అంగన్వాడీ టీచర్స్ ని తీసుకోవాలని రాజపేట తహసిల్దార్ కు మరియు మండల విద్యాధికారికి మరియు మండల కేంద్రమైన గ్రామ సర్పంచ్కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు బూరుగు స్వప్న మండల నాయకులు భాగ్యలక్ష్మి భారతి చంద్రకళ రజిత సుజాత వసంత సోనీ భాగ్యలక్ష్మి లు పాల్గొన్నారు.

## చామనపల్లిలో బడిబాట కార్యక్రమం



**ధర్మారం: జూన్ 06 (తెలంగాణ వాణి)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు అధ్వర్యంలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు రెండు జతల యూనిఫాంలు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం తో పాటు గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు ఎర్ర రాజు, ఏఎన్ఎం జ్యోతి, కమిటీ సభ్యులు రాపెల్లి స్వాతి, ఆశ వర్కర్ సరోజన, ఆయా సరోజన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రకృతిని మింగేస్తున్న మట్టి మాఫియా

- చూస్తూ ఊరుకుంటున్న అధికారులు!
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్

**వనపర్తి, జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల ప్రకృతి తీవ్రంగా దెబ్బతింటోందని, ఈ వ్యవహారంలో ఇసుక మాఫియాకు కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు అండగా నిలుస్తున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ ఆరోపించారు. జిల్లా ప్రజావాణి, అనంతరం సీఎం ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఒక్క ట్రాక్టర్‌ను కూడా నిలువరించలేని పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు. కోట్ల రూపాయల విలువైన మట్టి అక్రమంగా తరలిపోతోందని, గుట్టలు, చెరువులు కనుమ రుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ చూసినా గుట్టలు, చెరువుల నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని, దీనిపై ప్రజలు, పలు సంఘాలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదన్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నవారు అధికార పార్టీ నాయకుల అనుచరులే కావడంతో వారిని కాపాడుతున్నారనే చర్చ ప్రజల్లో జరుగుతోందని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడాలని ప్రశ్నించిన వారిపై బెదిరింపులు, ఒత్తిళ్లు





కొనసాగుతున్నాయని ఆరోపించారు. "ప్రకృతికే రక్షణ లేకపోతే ప్రజల భవిష్యత్తు ఎలా సురక్షితంగా ఉంటుంది?" అని ప్రశ్నించారు. "సేవ్ వనపర్తి"గా ఉండాల్సిన జిల్లా ప్రస్తుతం "షేవ్ వనపర్తి"గా మారుతోందని వ్యాఖ్యానించిన ఆయన, ఇప్పటివరకు సుమారు రూ.2 కోట్ల విలువైన మట్టి అక్రమంగా తరలిపోయిందని తెలిపారు. ఈ తవ్వకాల ద్వారా ప్రభుత్వానికి ఎంత రాయల్టీ వచ్చిందో సంబంధిత అధికారులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. శనివారం ఈ అంశాన్ని పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు, అటవీ ప్రాంతాల్లోని గుట్టల నుంచి మట్టి తవ్వకాలను సుప్రీంకోర్టు నిషేధించినప్పటికీ, కొందరు అధికారులు, నాయకులు ఆ నిబంధనలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.

సీఎం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు లేకపోవడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే మట్టి, చెరువుల తవ్వకాలను నిలిపివేసి ప్రకృతిని కాపాడాలని, పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి ఫోటోలు దిగడం మాత్రమే కాకుండా ప్రకృతి పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు కొత్తగొల్ల శంకర్, బీఎస్పీ నాయకుడు మైబూస్, లోక్‌సత్తా నాయకుడు రాజ్‌కుమార్, బీజేపీ నాయకులు రవి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులే పర్యావరణ చాంపియన్లు

- గ్రామీణ స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు ఎఫర్ట్- క్రై ఏఎం వినూత్న కృషి.
- చెట్లు నాటి.. భూమిని కాపాడుదాం
- విజయ కుమార్, ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్.



**దుమ్ముగూడెం, జూన్ 6 (తెలంగాణ వాణి)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 సందర్భంగా "ప్రకృతి నుంచి ప్రేరణ -- వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం" అనే అంతర్జాతీయ థీమ్‌తో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని అంజుపాక, బట్టీగూడెం, ఆర్లగూడెం, పైడిగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో రెండు రోజుల పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎఫర్ట్--క్రై ఏ.ఎమ్. ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో చిన్నారులు చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై తమ బాధ్యతను చాటిచెప్పారు. "నా కలల హరిత గ్రామం -- హరిత పాఠశాల" అంశంపై పోస్టర్ ప్రదర్శనలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో ఉపయోగకర వస్తువుల తయారీ, పాఠశాలల పరిసరాల పరిశుభ్రత పర్యవేక్షణ, చెట్ల నాటడం, సీడ్ బాల్



తయారీ వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వాతావరణ మార్పుల కారణాలు, వాటి ప్రభావాలు, నివారణ చర్యలపై చిన్నారులకు ప్రత్యేక శిక్షణ అందించారు. చెట్ల నరికివేత, పరిశ్రమల కాలుష్యం, వాహనాల ఉద్గారాలు, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వాతావరణ మార్పులకు ప్రధాన కారణాలని చిన్నారులు గుర్తించి, విద్యుత్, నీరు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. ముఖ్యంగా చిన్నారుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందిస్తే భవిష్యత్తు తరాలు ప్రకృతి సంరక్షణలో ముందుంటాయి. ఎఫర్ట్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, యువత, మహిళలను భాగస్వాములుగా చేసుకుని స్థిరమైన అభివృద్ధి, వాతావరణ మార్పుల నివారణ, జీవవైవిధ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తోంది. చిన్నారులే నిజమైన పర్యావరణ చాంపియన్లు. వారి ఆలోచనలు, చర్యలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయి" అని పేర్కొన్నారు. వాతావరణ మార్పులలో ఎక్కువగా చిన్నారుల మీద ప్రభావం చూపుతుంది.
స్థానిక సమాజాన్ని పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ద్వారా సామూహిక బాధ్యతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అలాగే వాడివేసిన వ్యర్థ పదార్థాలతో రోజువారీ ఉపయోగకర వస్తువులను తయారు చేయడం ద్వారా 'వ్యర్థం నుంచి వనరు' అనే సందేశాన్ని చిన్నారులు సమాజానికి అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగనవాడీ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు, చిన్నారులు మరియు ఎఫర్ట్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి "నేను ప్రకృతిని జాగ్రత్తగా చూసుకుంటాను... భవిష్యత్తు కోసం మన భూమిని కాపాడతాను" అనే ప్రతిజ్ఞ చేశారు.

# దళిత క్రైస్తవులకు నమ్మక ద్రోహం చేసిన కాంగ్రెస్

**వనపర్తి : జూన్ 6, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
1950 రాష్ట్రపతి ఉత్తర్వులు దళితుల మెడ మీద కత్తిలాగా వేలాడుతున్నాయని , ఈ ఉత్తర్వులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 , 15, 25 కు పూర్తి వ్యతిరేకమైనవని కనుక వెంటనే వాటిని రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో హెబ్రోన్ చర్చిలో దళిత క్రైస్తవులు రాజ్యాంగ హక్కులు సామాజిక హోదా అనే అంశం మీద మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు ఎన్సిజేఏసీకెపి ఐజాక్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ,ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఈ దేశంలోకి క్రైస్తవం ఇస్లాం రాకముందు ఏ విధమైనటువంటి కులవ్యక్షత ఉన్నదో ఆ వివక్షత నేటికీ అనేక రూపాల్లో కొనసాగుతుందని అన్నారు. ఈ దేశ కుల వ్యవస్థ అన్ని మత విశ్వాసాలను ద్వితీయ స్థాయిలోకి నెట్టివేసిందని అన్నారు. అన్ని మతాల మీద ఆధిపత్యం చెలాయిస్తున్నది కుల వ్యవస్థ మాత్రమే అని అన్నారు. కుల వ్యవస్థ రద్దుకానంత కాలం దాని ప్రభావం అన్ని మతాల మీద ఉంటుందని అన్నారు.అందులో భాగంగానే క్రైస్తవంలోకి వెళ్లిన దళితులు కులం కోణంలోనే అవమానాలకు దూషణలకు అకృత్యాలకు అత్యాచారాలకు బలి అవుతున్నారని అన్నారు.కావున ఏ మతంలోకి వెళ్లిన దళితుల మీద సామాజిక వివక్షత మారడం లేదని అన్నారు. కాబట్టి 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని లేదా సిక్కు దళితులకు, బౌద్ధ దళితులకు ఎస్సీ హోదా ఇచ్చినట్లుగానే దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రైస్తవ మతంలోకి వెళ్లిన బ్రాహ్మణ, రెడ్డి, కమ్మ, వైశ్య ఇతర అగ్రకులాల సామాజిక హోదా మారనప్పుడు కేవలం దళితుల హోదా మాత్రమే ఎందుకు మారుతుందని ప్రశ్నించారు. అలాగే క్రైస్తవంలోకి వెళ్లిన అగ్రకులాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు



పొందుతున్నప్పుడు, క్రైస్తవంలోకి వెళ్లిన బీసీలు, ఎస్టీలు వారి రిజర్వేషన్ వాళ్ళు పొందుతున్నప్పుడు క్రైస్తవంలోకి వెళ్లిన దళితులు మాత్రమే రిజర్వేషన్ పొందడానికి ఎందుకు అనర్హులవుతారో సమాధానం కావాలని డిమాండ్ చేశారు.ఎవరి మీద లేని ఆంక్షలు కేవలం దళితుల మీదనే ఎందుకు పెడుతున్నారో ఈ వివక్షతను సమాజమంతా అర్థం చేసుకోవాలని అన్నారు. దళిత క్రైస్తవులు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే బలంగా నమ్మారని ,అలాంటి కాంగ్రెస్సే దళిత క్రైస్తవులకు నమ్మకద్రోహం చేసిందని అన్నారు.1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రావడానికి, దళిత క్రైస్తవులు ఎస్సీ హోదా కోల్పోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీనే అ అన్నారు. దళిత క్రైస్తవులను నమ్మించి వారి ఓట్లు వేయించుకొని వారిని దారుణంగా మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని అన్నారు. 1947 నుండి 1977 వరకు మూడు దశాబ్దాలు ఏకచత్రాధిపత్యంతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ దళిత క్రైస్తవులకు న్యాయం చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. సిక్కు దళితులకు, బౌద్ధ దళితులకు మినహాయింపులు ఇచ్చి న్యాయం చేసినట్టుగానే దళిత క్రైస్తవులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ పూర్తి వివక్షతను పాటించిందన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాలను ఇకనైనా దళిత క్రైస్తవ సమాజం అర్థం చేసుకోవాలని అన్నారు.తాను ఏ పార్టీ వాడిని కానని, తన ఒంటి మీద కండువా ఎప్పటికీ మారదని, ప్రజల కోసం నిరంతరం పని చేస్తానని అన్నారు.సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదు అని తీర్పు చెబితే అన్ని రాజకీయ పార్టీలు మౌనం వహించాయని అన్నారు.దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఎవరు నోరువిప్పలేదని అన్నారు. అట్లాంటి సమయంలో ఆందోళనలో, నిరాశ , నిస్పృహలో ఉన్న దళిత క్రైస్తవులకు మనోధైర్యం అందించి అండగా నిలబడాలనే ఎమ్మార్పీఎస్ ముందుకు వచ్చిందని అన్నారు. దళితులు ఏ మతంలోకి మారిన వారు దళితులుగానే ఉంటారని, కనుక అన్ని మతాల్లో ఉన్న దళితులకు గౌరవం, గుర్తింపు , హక్కులు దక్కాలన్నదే తమ విధానమని అన్నారు.దళిత క్రైస్తవులు రాజ్యాంగ హక్కులు పొందడానికి పోరాటమే మార్గంగా ఎంచుకోవాలని అన్నారు.గతంలో సిక్కు దళితులు పోరాటం చేసి సాధించుకున్నట్లుగానే, బౌద్ధ దళితులు పోరాటం చేసే సాధించుకున్నట్లుగానే దళిత క్రైస్తవులు కూడా పోరాటం చేసి ఎస్సీ హోదాను సాధించుకోవాలని అన్నారు. ఈ పోరాటం జటిలమైనది అయినప్పటికీ ఎన్నో సవాళ్లు ఎదురుగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించే శక్తిని కూడగట్టుకొని ఆత్మస్థైర్యంతో పోరాడుదాం అని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో లక్ష్యం వైపు ప్రయాణం చేద్దామని అన్నారు.న్యాయం, ధర్మం దళిత క్రైస్తవుల పక్షాన ఉంది. ఇక శక్తివంతమైన ఉద్యమాన్ని నడిపి మరింత ప్రజా మద్దతును సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేద్దామని అందుకు దళిత క్రైస్తవులు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, దేశంలో దళిత పాస్టర్ల మీద జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవుల మీద దాడులు చేస్తే ఇక సహించేది ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని కె పి ఐజాక్ ఎన్ సి జేఏసీ వనపర్తి జిల్లా క్రిస్టియన్ పాస్టర్ల జేఏసీ. ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవులు , పాస్టర్లు , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే కేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ , ఆర్ శాస్త్రి, చంద్రశేఖర్, విజయ్, లీగల్ అడ్వైజర్ కొమ్ము వెంకటేష్,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాం సాగర్ గ్రామ వాసి ఇండియన్ ఆర్మీ ఎంపిక...

**కొమురవెల్లి.జూన్.6 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాం సాగర్ గ్రామవాస్తవ్యులు తాడూరి హరిబాబు ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకుడికి గ్రామ సభలో శాలువాతో సత్కరించారు శనివారం రోజున రాం సాగర్ గ్రామంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తాడూరి హరిబాబు (తండ్రి: తాడూరి నర్సింహులు) ఇండియన్ ఆర్మీకి ఎంపికైన సందర్భంగా రాం సాగర్.గ్రామ సర్పంచ్ అక్కేనపల్లి రాజ్యాలక్ష్మి మల్లారెడ్డి మండల అధికారుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు హరిబాబును అభినందిస్తూ, దేశ సేవకు అంకితమవుతున్న ఆయన గ్రామానికి గర్వకారణమని కొని యాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమతో ఈ విజయాన్ని సాధించిన హరిబాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, దేశానికి మరియు గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ఉప సర్పంచ్ ఏసిరెడ్డి మల్లారెడ్డి, వార్డు సభ్యులు అక్కేనపల్లి లావణ్య--కొండల్ రెడ్డి, పాకనటి కిషన్, గంగుల ఐలయ్య, గుజ్జు చంద్రకళ, తాడూరి రమేష్, తాడూరి కవిత, చింతల కరుణాకర్, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, నాయకులు



ప్రవీణ్ రెడ్డి, నర్సింహా రెడ్డి, దాసరి శ్రీను, సంపత్ రెడ్డి, దాసరి శేఖర్, దువ్వల రాజయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఆర్డీవోగా షర్మిల

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో



**కరీంనగర్ టౌన్:జూన్ 06 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా షర్మిల జిల్లా కలెక్టర్‌కు పూల మొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలన,రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. కాగా షర్మిల శనివారం కరీంనగర్ ఆర్డీవోగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# కో-ఆప్షన్ పదవికి మిట్టపల్లి పోలు నామినేషన్




**రామకృష్ణాపూర్, జూన్ 06 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యుల ఎన్నికలో భాగంగా సిపిఐ పార్టీ తరపున మైనారిటీ కోటాలో కో–ఆప్షన్ పదవికి మిట్టపెల్లి పోలు శనివారం నామినేషన్ దాఖలు చేశారు.?సిపిఐ పార్టీ మద్దతుతో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరితా, సిపిఐ పార్టీ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పోలు మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.?ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ..మైనారిటీల హక్కుల కోసం, క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు కట్టుబడి ఉన్న వ్యక్తిగా మిట్టపెల్లి పోలును మైనారిటీ కోటాలో బరిలో దించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాదండి సాంబయ్య, మామిడి గోపి,ఎగుడ మొండి కౌన్సిలర్లు కౌడగోని సాంబయ్య, మద్దేల శంకర్ పార్టీ ప్రజా సంఘాల నాయకులు మద్దతును ప్రకటించారు.

# కాంగ్రెస్ బీఎల్‌ఏలకు ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

## ఎన్నికల విజయానికి బీఎల్‌ఏలే బలమైన సైన్యం : ఆత్రం సుగుణ




**ఆసిఫాబాద్ : జులై 06 (తెలంగాణ వాణి )**
ఆసిఫాబాద్ : ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) కీలక పాత్ర పోషిస్తారని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆసిఫాబాద్ పట్టణంలోని ఓడ్డేపల్లి గార్డెన్‌లో నిర్వహించిన బీఎల్‌ఏల ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, ఓటరు జాబితాల పరిశీలన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల నిబంధనలు తదితర అంశాలపై ప్రతి బీఎల్‌ఏ పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పార్టీ బలోపేతం, ఎన్నికల సన్నద్ధతలో భాగంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన మోహన్, నరేష్ రాథోడ్ లు బీఎల్‌ఏలకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితా నిర్వహణ, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారు సవివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యామ్ నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,జిల్లా గ్రంథాలయం చైర్మన్ అనిల్ కుమార్, డీసీసీ కార్యవర్గ సభ్యులు తారిక్, భీమ్రావు,గాదెవేణి మల్లేష్,విజయ్,శోభన్,యూత్ కాంగ్రెస్ నాయకుడు కమల్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రాఘవపల్లి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు:



**ఎల్లారెడ్డి జూన్ 06 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో నాగిరెడ్డిపేట్ మండలం రాఘవపల్లి గ్రామ సర్పంచ్ నర్ల గంగామణి మల్లేష్‌తోలి పాటు వార్డు సభ్యులు సురేందర్, బాలమణి వెంకయ్య, ఇందిరవ్వ పాపయ్య, చాకలి రుక్మిణి గంగయ్య, భాస్కర్, మాలావత్ రమేష్ మరియు ఉపసర్పంచ్ సూరయ్య లు ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి గత 20 సంవత్సరాల్లో ఎన్నడూ చూడలేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు.అదేవిధంగా గత 20 సంవత్సరాలుగా యెల్లారెడ్డి నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల మంజూరు జరగలేదని, మదన్ మోహన్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాతే ఇందిరమ్మ ఇళ్లను భారీ స్థాయిలో మంజూరు చేసి పేదల సొంతింటి కలను నెరవేర్చారని కొనియాడారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మదన్ మోహన్ గారి నాయకత్వాన్ని బలోపేతం చేయడానికే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు క్రిస్టోఫర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు**

**మంచిర్యాల,జూన్ 06 (తెలంగాణ వాణి):**
రాష్ట్రంలో నీట్–2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్–2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్–2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు.



ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన
- పర్యాటక కేంద్రాలకు దీటుగా ములుగు పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నాం
- రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క

**ములుగు, జూన్ 06 (తెలంగాణ వాణి)**
ములుగును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని, పర్యాటక కేంద్రాలకు దీటుగా ములుగు పట్టణ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం ములుగు పట్టణంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ 2025–26 నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ములుగు పట్టణ పరిధిలో జాతీయ రహదారి–163 నుండి ఎరుకలవాడ వరకు రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, జాతీయ రహదారి–163 నుండి ఎస్సీ కాలనీ వరకు రూ.5 కోట్ల 75 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, అలాగే ములుగు పట్టణ తూర్పు ప్రాంతంలో రూ.5 కోట్ల 95 లక్షల వ్యయంతో అంతర్గత



సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ములుగు మున్సిపాలిటీ పరిధిలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ములుగు మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి పట్టణాన్ని మరింత సుందరంగా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ములుగు పట్టణాన్ని అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రామప్ప, జంగాలపల్లి, మేడారం ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన జంక్షన్ల తరహాలో గట్టమ్మ జంక్షన్‌తో పాటు ములుగు బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, ఎంఆర్ఓ కార్యాలయం, కలెక్టరేట్ ఎదురుభాగం వంటి కీలక ప్రాంతాల్లో జంక్షన్ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రింగ్ రోడ్ నిర్మాణ ప్రతిపాదనపై పరిశీలన జరుగుతోందని, కలెక్టరేట్, యూనివర్సిటీ, దేవగిరిపట్నం ప్రాంతాలను అనుసంధానించే రింగ్ రోడ్ మార్గాలపై పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అనుకూలమైన మార్గాన్ని ఎంపిక చేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు, గృహాలకు నష్టం కలగకుండా రహదారి అభివృద్ధి చేపట్టడం ద్వారా పట్టణంలో భారీ వాహనాల రద్దీని తగ్గించడంతో పాటు ప్రత్యేక సందర్భాల్లో ట్రాఫిక్ మళ్లింపులకు కూడా సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, నాణ్యతతో సకాలంలో పూర్తి అయ్యేలా సహకరించాలని కోరారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# అనబేరి ప్రభాకర్ రావు విగ్రహ పునః ప్రతిష్టాపనకు స్థల పరిశీలన

**హుస్నాబాద్ జూన్ 6 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణం లోని సిద్దిపేట జాతీయ రహదారి, ఆర్టీసీ డిపో క్రాస్ రోడ్డులో అనబేరి ప్రభాకర్ రావు విగ్రహ పునః ప్రతీస్థాపన కు స్థల పరిశీలన చేస్తున్న సీపీఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్ పర్సన్ చిత్తారీ పద్మ, మున్సిపల్ అధికారుల శివ, సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, సీపీఐ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి,మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్, గూడ పద్మ, చాడా శ్రీధర్ రెడ్డీ, పొదిల కుమారస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,



జంగా విజయా సీపీఐ నాయకులు గంబీరాపు మధు, అయిలేని మల్లారెడ్డి,రోళ్ల భాగ్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు .



# మంజీరా నదిలో మృతి చెందిన తల్లి, కూతురు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి, జూన్ 6 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని లింగంపేట్ మండలం పర్మల్ల గ్రామానికి చెందిన కొడబోయిన అనిత, ఆమె కుమార్తె కొడబోయిన శివాని నిన్న ప్రమాదవశాత్తు మంజీరా నదిలో పడి మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కూతురు మృతిచెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషాద ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నేడు పర్మల్ల గ్రామానికి చేరుకుని మృతుల అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం శోకసంద్రంలో మునిగి పోయిన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుటుంబానికి జరిగిన ఈ తీరని లోటు బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ జాడి రాంబాబుకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



**ఏటూరునాగారం జూన్6(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న జాడి రాంబాబును ఆయనతో కలిసి చదువుకున్న 2003–2004 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏటూరునాగారం మండల కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని పొందుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జాడి రాంబాబు సేవలను అభినందించారు. గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రజలకు మరింత చేరువ కావాలని, సమాజ సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్నేహితులు, సహచర విద్యార్థులతో కలిసి జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. జాడి రాంబాబుతో తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. సన్మానానికి స్పందించిన జాడి రాంబాబు, తనపై చూపిన అభిమానానికి పూర్వ విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2003–2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**ఎల్లారెడ్డి జూన్ 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్లారెడ్డి మండలం సర్దల్పూర్ గ్రామానికి చెందిన జక్కుల రాజు రామయ్య 39 సంవత్సరములు కులము:ముదిరాజ్ వృత్తి :పెయింటర్, తన కూతురు స్పందన ను మాటూరు గ్రామానికి ఇచ్చి పెళ్లి చేసినాడు తన భార్య కిష్టమని 5 నెలల క్రితం గుండెపోటుతో మరణించినది అయితే



కూతురుకు పెళ్లి చేసిన సమయంలో ఆయన అప్పులు తీర్చలేక మరియు భార్య చనిపోయినందున ఒంటరిగా ఉంటూ జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని ఉద్దేశముతో గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు అని కూతురు జక్కుల స్పందన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.

# అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవానికి తరలిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ

**జమ్మికుంట: జూన్ 06 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కోహెడలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మార్కెట్ కమిటీ ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు బయలు దేరారు. రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన రంగాల అభివృ ద్ధికి




దోహదపడేలా సుమారు రూ.500 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేకంగా పాల్గొనడం విశేషం. ఈ సంద ర్భంగా చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడు తూ రైతులు పండించే పండ్ల కు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, నిల్వ,రవాణా,ఎగుమతి సౌకర్యాలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావ డం ఈ మార్కెట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు హాజరయ్యారు.

## ఓ అధికారికి వీడ్కోలు,..

## నూతన అధికారికి స్వాగతం



**ఇల్లందకుంట:జూన్ 06 (తెలంగాణ వాణి)**
పాతర్లపల్లి లో ఏఈఓ మమతకు ఘన వీడ్కోలు,సంగీతకు ఘన స్వాగతం పలికారు. సిరిసేడు క్లస్టర్ నుంచి బూజునూరుకు బదిలీపై వెళ్తున్న ఏఈఓ మమతను పాతర్లపల్లి సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డి,గ్రామ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. ఆమె సేవలను కొనియాడు తూ వీడ్కోలు పలికారు.ఇదే కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఈఓ సంగీతను గ్రామ పాలకవర్గం శాలువాతో సత్కరించి,సాదరంగా ఆహ్వా నించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం చల్లూరి కుమార్, కోడం నవీన్,చల్లూరి చిరంజీవి,మహిపాల్ రెడ్డి, అమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, సమ్మయ్య, రామ్ తిరుపతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం

### 5 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం



**జమ్మికుంట జూన్ 06 (తెలంగాణ వాణి)**
జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో పట్టణంలోని తాగునీటి సరఫరా, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో ప్రవేశపెట్టిన 5 అంశాలను మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే అవసరమైన పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), మేనేజర్ జి.రాజి రెడ్డి, ఏఈ వికాస్, జేఏవో రాజశేఖర్ రెడ్డి, టీపీఎస్ రాజ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హోంగార్డు నాయిని రాజేందర్ సేవలు అమోఘం సీపీ గౌస్ ఆలం



**కరీంనగర్:జూన్ 06 (తెలంగాణ వాణి)**
పోలీసు శాఖలో హోంగార్డుగా చేరి,35 సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాయిని రాజేందర్ పదవీ విరమణ సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషన రేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై,రాజేందర్ ను శాలు వాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడు తూ కమీషనరేట్ కేంద్రంలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించిన నాయిని రాజేందర్,తన 35 ఏళ్ల సర్వీసులో ఎంతో అంకితభా వంతో,నిబద్ధతతో పనిచేశా రని కొనియాడారు.పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని,క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేని వని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన రాజేందర్ శేష జీవితం సుఖసంతోషా లతో,ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షిం చారు.అనంతరం పోలీస్ అధికారు లు,సిబ్బంది సమక్షంలో నాయిని రాజేందర్ కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.తన సర్వీసు కాలంలో తోటి సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ, విధుల్లో క్రమశిక్షణ పాటించిన ఆయనను పలువురు అధికా రులు అభినందించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్(హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ రవి మరియు కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికా రులు,హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వాహన దొంగలను ఛేదించిన ఎస్ఐ భార్గవ్



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 6:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఇటీవల గ్రామాలలో తిరుగుతూ వాహనాలను దొంగిలిస్తున్న అంతర్ జిల్లా వాహన దొంగలను శనివారం రోజున నాగిరెడ్డి పేట పోలీసులు ఛేదించి పట్టుకున్నారు . ఈ క్రమంలో గోపాల్పేట గ్రామస్తులు దొంగలను అనుమానించగా వారిని సినిమా స్టైల్ లో 8 కిలోమీటర్లు ప్రయాణించి ఛేదించి పట్టుకున్నారు . ఈ ముఠాను చేదించడానికి గోపాల్పేట గ్రామ సభ్యులు సహకరించారు . వారికి పోలీస్ యంత్రాంగం ధన్యవాదాలు తెలిపారు . అలాగే ఎస్ఐ భార్గవ్ ను ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు .

# గిరిజన విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

- ఐటిడిఏ పీవో బి. రాహుల్
- ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు కూరగాయలు, పండ్లు, చికెన్ సరఫరాపై టెండర్ ప్రక్రియ ప్రారంభం
- నాసిరకం సరుకులు సరఫరా చేస్తే కఠిన చర్యలు - మూడేళ్లపాటు టెండర్లకు అనర్హత





**భద్రాచలం, జూన్ 6 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, గురుకులాలు, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 115 ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు, 32 గురుకుల విద్యాలయాలకు తాజా కూరగాయలు, పండ్లు, స్కిన్‌లెస్ చికెన్, మటన్ సరఫరా చేయడం, క్యాటరింగ్, స్వీపింగ్, శానిటేషన్ సేవల నిర్వహణకు సంబంధించిన టెండర్ బాక్సులను తెరిచి టెండర్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని విద్యాసంస్థలకు సరుకులు సరఫరా చేసేందుకు సుమారు 278 మంది ఏజెన్సీదారులు టెండర్లు దాఖలు చేశారని తెలిపారు. అతి తక్కువ ధరలను కోట్ చేసిన అర్హత కలిగిన ఏజెన్సీలను కమిటీ సభ్యుల సమక్షంలో పారదర్శకంగా ఎంపిక చేస్తామని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం వారానికి మూడు సార్లు తాజా కూరగాయలు, చికెన్, మటన్ సరఫరా చేయడంతో పాటు వారంలో ఐదు రోజులు అరటిపండ్లు, రెండు రోజులు ఇతర పండ్లను తప్పనిసరిగా అందించాలని సూచించారు.విద్యాసంస్థలకు నాసిరకమైన సరుకులు సరఫరా చేసినట్లు ఫిర్యాదులు వచ్చినా, లేదా ఆకస్మిక తనిఖీల్లో అలాంటి అంశాలు వెలుగులోకి వచ్చినా సంబంధిత ఏజెన్సీలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, మూడు సంవత్సరాలపాటు ట్రైబల్ వెల్ఫేర్ టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్‌లిస్ట్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, ఈఈ మధుకర్, ఆర్‌సీఓ అరుణకుమారి, డీఎం జీసీసీ సమ్మయ్య, ఏసీఎంఓ రమేష్, భద్రాచలం ఏటిడిఓ అశోక్ కుమార్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఏజెన్సీ యజమానులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, రామకృష్ణారావు**
**కరీంనగర్ జూన్ 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)**






రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డిజిపి మహేష్ భగవత్,పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు,వరి ధాన్యం కొనుగోలు,జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానం లో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరె న్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభు త్వ ముఖ్య కార్యదర్శి మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్ట ణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింద ని,72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నా రని,ఇందుకు తగిన ఏర్పాట్ల తో సిద్ధంగా ఉండాలని తెలిపా రు.పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని,రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతు లపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు.ప్రభు త్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయా లని,పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయా లని,అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీ క్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలిం పు,అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ,బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేప ట్టాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని,మిగిలి న ధాన్యాన్ని కూడా త్వరితగ తిన కొనుగోలు చేసి కొనుగో లు ప్రక్రియ ఎలాంటి ఆటంకా లు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగింద ని,ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదు గా మహిళా సమాఖ్య సభ్య లకు లాంఛనంగా అందజే యడం జరుగుతుందని తెలిపారు.ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు,ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వ యంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు.జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజే యవలసిన యూని ఫామ్ లతో సిద్ధంగా ఉండాల ని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడు తూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,సోషల్ మీడి యాలో అసత్య ప్రచారా లకు ఎప్పటికప్పుడు స్పందిం చి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నర్సింగారావు డిఎం రజనీ కాంత్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత పోలీసుల ప్రధాన లక్ష్యం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**
**హనుమకొండ/ధర్మ సాగర్: జూన్ 06 (తెలంగాణ వాణి)**





మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచే స్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగం గా రెవిన్యూ మరియు పోలీ సుల ఆధ్వర్యంలో శనివారం ధర్మసాగర్ మండలం పెంద్యా ల గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు.వరంగల్ పోలీస్ కమి షనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులను ఉద్దేశిస్తూ వరంగల్ సీపీ ముందుగా మహిళ భద్రత గురించి మాట్లాడుతూ ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిపో వాలని, ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి పోవాలని, మహిళలు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని, మహిళల భద్రతకై షీ టీం విభాగం పనిచేస్తుందని ఎవరైనా వేధింపులకు పాల్పడితే మౌనం వీడి పోలీసులకు సమాచారం ఇవ్వాలని,మహిళలు తమ. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని,పిల్లల అభివృ ద్ధి లో మహిళల పాత్ర కీలకమ ని సీపీ చెప్పారు.రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రతి వాహన దారుడు బాధ్యాయుతంగా వ్యవహరించాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించగలమని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి,ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు,స్థానిక సర్పంచ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

### నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యం

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**
**నిర్మల్,జూన్:06(తెలంగాణ వాణి ప్రతినిధి)**





జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (=ాజుు×) ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఏర్పాటుకు సంబంధించి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించవచ్చని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ సహకారంతో జిల్లాలో ఆధునిక సదుపాయాలతో కూడిన ఆర్‌సెటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ శిక్షణ సంస్థ ద్వారా సంప్రదాయ కోర్సులతో పాటు తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు, మత్స్య సంపద అభివృద్ధి, పాడి పరిశ్రమ, కంప్యూటర్, ఇతర సాంకేతిక ఆధారిత కోర్సులు, చిన్న వ్యాపారాల నిర్వహణ, సేవారంగానికి సంబంధించిన నైపుణ్య శిక్షణలను అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.
ఈ శిక్షణలు యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో దోహదపడతాయని పేర్కొన్నారు.
ప్రస్తుతం ఉట్నూర్, నిజామాబాద్ జిల్లాల్లోని ఆర్‌సెటీ శిక్షణ సంస్థల ద్వారా నిర్వహిస్తున్న కోర్సులు, శిక్షణా విధానాలు, లబ్ధిదారుల ఎంపిక, ఉపాధి కల్పన అవకాశాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల విధానాలను అధ్యయనం చేసి నిర్మల్ జిల్లాలో కూడా సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.జిల్లాలో ప్రతిపాదిత శిక్షణ సంస్థ కోసం అవసరమైన స్థలం, మౌలిక సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణ విధానాలపై సంబంధిత శాఖల అధికారులు పనిచేసి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, కార్మిక శాఖ అధికారి రాజలింగు, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి:

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**







**నిర్మల్, జూన్ (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై సంబంధిత అధికారులు అందరికీ పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఉండరాదని చెప్పారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మొత్తం పారదర్శకంగా నిర్వహించి, నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వారి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే-5 గని ఉన్నతాధికారుల వేధింపులతోనే అప్రెంటిస్ యువతి వసుమతి ఆత్మహత్య

- మృతి కారకులపై కఠిన చర్యలు తీసుకోకుంటే
- జీఎం కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో భారీ ధర్నా
- కొత్తగూడెం ఏరియా జీఎంకు వినతిపత్రం అందజేసిన గిరిజన సంఘాల నాయకులు





భద్రాద్రి బ్యూరో, జూన్ 06 (తెలంగాణ వాణి) సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే-5 ఇంక్లైన్ గనిలో అప్రెంటిస్‌గా పనిచేస్తున్న గిరిజన యువతి వసుమతి (23) మృతి చెందడం అత్యంత బాధాకరమని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుకు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు.
వసుమతి పురుగుల మందు సేవించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం తీవ్ర విషాదకరమని పేర్కొంటూ, ఆమె కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వసుమతి మృతికి గనిలోని కొందరు అధికారుల వేధింపులే కారణమన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించాలనే ఆశయంతో అప్రెంటిస్‌గా చేరిన వసుమతి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను పూర్తిస్థాయిలో విచారించాలని కోరారు. వేధింపులకు పాల్పడినట్లు తేలిన అధికారులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారిని కాపాడే ప్రయత్నంలో ఓ చిరుద్యోగిని బలి చేయరాదని స్పష్టం చేశారు. వసుమతి కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే వసుమతి కుటుంబ సభ్యులతో కలిసి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ముఖ్య నాగేశ్వరరావు, సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ ఏ. భాస్కరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ భూక్య వెంకట్రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. రాందాస్, లైజన్ ఆఫీసర్ జర్పుల లింగా, భూక్య భీముడు, బి. రమేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ భూక్య తౌర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం హత్య కేసులో షాకింగ్ ట్విస్ట్



త్రిపురారం : త్రిపురారం మండలంలోని ఓ వ్యవసాయ బావిలో లభించిన మహిళ మృతదేహం మిస్టరీని త్రిపురారం పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. మృతురాలి గుర్తింపుతో పాటు హత్యకు పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలానికి చెందిన తిరుపతమ్మగా గుర్తించారు. ఈ ఘటన పై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలం పరిసరాల్లో లభించిన ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, కాల్ డేటా, మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా అనుమానితుడు లింగప్పను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో అతడు నేరాన్ని ఒప్పుకున్నాడు. తిరుపతమ్మతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తెలిపిన నిందితుడు, వ్యక్తిగత విభేదాల కారణంగానే హత్య చేసినట్లు అంగీకరించాడు. పోలీసుల కథనం ప్రకారం ముందుగా తిరుపతమ్మ చేతులను కట్టి, అనంతరం చీరతో గొంతు బిగించి హత్య చేశాడు. నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో మృతదేహానికి రాయి కట్టి బావిలో పడేశాడు. నిందితుడి వద్ద నుంచి మృతురాలికి చెందిన సెల్‌ఫోన్, తాళిబొట్టు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన ప్రత్యేక పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో సిపిఐ పక్ష బలాన్ని సమర్థవంతంగా చాటాలి

- ప్రజాసేవకు, సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్లు కృషి చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తాలి
- ఈనెల 10న జరిగే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, జూన్ 06 (తెలంగాణ వాణి)**
కౌన్సిల్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సిపిఐ పక్ష కార్పొరేటర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐ పక్ష కార్పొరేటర్లు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పౌర సేవలు అందించాలని సూచించారు. రాబోయే కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి కార్పొరేటర్లు ముందుండాలన్నారు. పట్టణంలోని ప్రతి వార్డు పరిధిలో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాల వంటి సమస్యలను గుర్తించి వాటి తక్షణ పరిష్కారానికి మున్సిపల్ అధికారులతో కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్యులపై భారం పడుతోందని, నిత్యావసర వస్తువుల అధిక ధరలకు నిరసనగా ఈనెల 10వ తేదీన చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని కార్పొరేటర్లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# నామా వినోద్‌పై దాడి చేసిన భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను అడ్డుకుంటే దాడులకు తెగబడటం దుర్మార్గం
- ప్రభుత్వ స్థలాలను ప్రజలకే ఉపయోగపడాలి
- సర్వేను జీర్ణించుకోలేకే కక్షపూరితంగా నామా వినోద్‌పై దాడి
- కొత్తగూడెం కార్పొరేషన్ సిపిఐ పక్ష మహిళా ప్రతినిధి పద్మ



**కొత్తగూడెం, జూన్ 06 (తెలంగాణ వాణి)**
నామా వినోద్‌పై దాడి చేసినవారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవడంతోనే కక్షకట్టి ఈ దాడికి పాల్పడ్డారని కొత్తగూడెం కార్పొరేషన్ సిపిఐ పక్ష మహిళా ప్రతినిధి పద్మ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక శేషగిరిభవన్లో ఆమె మాట్లాడారు. పాల్వంచ సీతారాంపట్నం 35వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని ప్రజల ఉపయోగార్థం ప్రీ-ప్రైమరీ హెల్త్ సెంటర్, అంగన్వాడీ సెంటర్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించాలని ప్రజల తరఫున తాము అధికారులను కోరామని ఆమె తెలిపారు. ప్రజా అవసరాల నిమిత్తం స్థానిక తహసీల్దార్ ఈ భూమిని అధికారికంగా సర్వే కూడా చేశారని ఆమె గుర్తుచేశారు. అయితే ఈ విషయాన్ని జీర్ణించుకోలేక, ఎలాగైనా భూమిని కబ్జా చేయాలనే దురుద్దేశంతోనే 35వ డివిజన్ కార్పొరేటర్ భర్త నామా వినోద్‌పై కొందరు భూకబ్జాదారులు అత్యంత అమానుషంగా దాడి చేశారని ఆమె మండిపడ్డారు. సమాజంలో ఇలాంటి అరాచక శక్తుల ఆగడాలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ దాడి ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించి, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నామా కీర్తి, పగడాల ఆకాంక్ష, నూనావత్ శ్యామల, మద్దాల హరిత, యూసుఫ్, బండి నర్సింహా, బోయిన విజయ్, పొలమూరు ధనలక్ష్మి, గుర్రం వెంకటేశ్వర్ రావు, సింధు తపస్వి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసాలు, అబద్ధాలకు ప్రతీక: మాజీ మంత్రి తలసాని




: కాంగ్రెస్ మోసాలు, అబద్ధాలకు ప్రతీకగా మారిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ ?యాదవ్? మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం అప్పులు చేసి ప్రజల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలంలో నాలుగు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రానికి ఏమి చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గులాబీ జెండా పార్టీ నాయకులు, కార్యకర్తల గౌరవాన్ని పెంచిందని, పార్టీని వీడి వెళ్లిపోయిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి పార్టీలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.
పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అధ్యక్షతన ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశాని ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 14న నిర్వహించనున్న ఖైరతాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై ప్రతి కార్యకర్త పూర్తి అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు ఓటరుగా నమోదు అయ్యేలా బూత్ లెవల్ ఏజెంట్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, కష్టపడి పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం, గౌరవం, గుర్తింపు లభిస్తాయని స్పష్టం చేశారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు కేసీఆర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని, పోరాడి సాధించుకున్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అనే భావన ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలైనా, ఎమ్మెల్యే ఎన్నికలైనా, ఏ ఎన్నికలు వచ్చినా ఎగిరేది గులాబీ జెండానేనని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

# కారు షెడ్డుకే.. మర్యాద తప్పితే పొలిమేర దాటనివ్వం : సీఎం రేవంత్ రెడ్డి

కోహెడ పండ్లమార్కెట్ తెలంగాణకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకువస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా ఓఆర్ఆర్ కు ఆనుకుని ఉన్న 239 విశాలమైన ఎకరాల్లో కోహెడ అంతర్జాతీయ పండ్లమార్కెట్ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూడలేని బీఆర్ఎస్.. వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. వరంగల్, ఆదిలాబాద్ లలో ఎయిర్ పోర్టు అక్కర్లేదని, ఫ్యూచర్ సిటీని అడ్డుకోవాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారన్నారు. త్వరలో అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి రాబోతున్నాయని తెలిపారు.
ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు కేవలం వరి, మొక్కజొన్నలు, పత్తి, మిర్చి పంటలు మాత్రమే పండిస్తున్నారని, కోహెడ మార్కెట్ అందుబాటులోకి వస్తే పండ్లను కూడా సాగుచేయవచ్చన్నారు. ఒకప్పుడు నగరానికి సరిపడా కూరగాయలు, పాలు రంగారెడ్డి జిల్లా నుంచే వచ్చేవని గుర్తుచేశారు. ఓఆర్ఆర్, ఎయిర్ పోర్టు వచ్చాక రంగారెడ్డి జిల్లాలో స్థిరాస్తి వ్యాపారం పెరిగిందని, ఆ తర్వాతే జిల్లాలో వ్యవసాయం కుంటుపడిందన్నారు. కొత్తపేట నుంచి కోహెడకు పండ్లమార్కెట్ ను తరలించినపుడు తాత్కాలిక టెంట్లు వేయడంతో.. గాలి, వానకు అవి కూలిపోయి రైతులకు గాయాలయ్యాయని గుర్తుచేశారు. ఆనాడు తాను ఎంపీగా ఉన్నానని, అప్పుడే ఇంటిగ్రేటెడ్ పండ్లమార్కెట్ నిర్మిస్తానని హామీ ఇచ్చానని, నేడు ఆ హామీని సీఎంగా నెరవేస్తున్నానని తెలిపారు. రూ.లక్ష కోట్ల వ్యయంతో కట్టిన కాళేశ్వరం.. నేడు కూలేశ్వరం అయినా దేశంలోనే అత్యధికంగా వరిని ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం లేకపోతే వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపిస్తున్నామన్నారు. కూలేశ్వరం నేతలతో సలహాలు చెప్పించుకోవాల్సిన అవసరం తమకు లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కారు ఇప్పుడు పూర్తిగా చెడిపోయి షెడ్డుకు చేరిందని, ఇప్పుడు ఎన్ని రిపేర్లు చేసినా చెడిపోయిన కారు ఇక పనికిరాదని తెలిపారు. నాడు విధ్వంసం సృష్టిస్తే.. తాము వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నామన్నారు. ఎవరెంత ఏడ్చినా, ఎన్ని కుట్రలు పన్నినా ఆర్ఆర్ఆర్, అభివృద్ధి ఆగదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కట్టితీరుతామని, 2034 వరకూ తమదే అధికారమని పునరుద్ఘాటించారు.
మోడీని చూపించి భయపెట్టాలనుకుంటే భయపడమని, తమకు మాటలతో పాటు చేతలు కూడా తెలుసని హెచ్చరించారు. ఈనెల 15వ తేదీ తర్వాత ఒడ్లు కొనకుంటే.. బండి సంజయ్, కిషన్ రెడ్డిల సంగతేంటో చూస్తామన్నారు. మర్యాద తప్పితే ఎవ్వరినీ పొలిమేర కూడా దాటనివ్వమని తీవ్ర హెచ్చరిక చేశారు.

# ఇసుక దందా సాగితే సహించేది లేదు: మంత్రి వివేక్



రాష్ట్రంలో ఇసుక ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచడంతో పాటు అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను పూర్తిగా అరికట్టేందుకు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. శనివారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇసుక తవ్వకాల నిర్వహణ, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక లభ్యత, ఆదాయం, ఆదాయ వృద్ధికి ఉన్న అవకాశాలు, నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, వ్యవస్థలో తీసుకురావాల్సిన మెరుగుదలపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్ని కార్యకలాపాల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలన్నారు. లారీల కదలికలను నిరంతరం పర్యవేక్షించే బలమైన నిఘా వ్యవస్థ ద్వారా అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టీజీఎండీసీ డైరెక్టర్ అనుదీప్ దురిశెట్టి శాఖ చేపడుతున్న ఆదాయ వృద్ధి చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం, అక్రమ మైనింగ్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి మంత్రికి వివరించారు. కొన్ని ప్రాంతాల్లో శాఖ ఎదుర్కొంటున్న సవాళ్లను తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కీలక ఖనిజాలు, ఇతర ఖనిజాల అన్వేషణకు సంబంధించి కొనసాగుతున్న కార్యక్రమాలపై అధికారులు మంత్రికి నివేదిక సమర్పించారు. అన్వేషణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ప్రాధాన్యత గల అంశాలపై సమగ్ర నివేదికలను అందజేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సాండ్ బజార్ల పనితీరు, శాఖ నిఘా వ్యవస్థ, సిబ్బంది అవసరాలపై ఆరా తీశారు. రాష్ట్ర ఖనిజ వనరుల సమర్థ నిర్వహణ కోసం అమలు వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడంతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి వివేక్ సూచించారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com